# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.3.01.2019.**

## చేరువ “నేర నియంత్రణ అవగాహన రథం” కార్యక్రమంలో భాగంగా “చేరువ కియోస్క్ మెషీన్స్‌ను మరియు చేరువ క్రైమ్ బుల్లెటిన్‌ను” అవిష్కరించిన గౌ॥ ముఖ్యమంత్రిగారు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్దీకరణకు సంబంధించి పలు సంస్థాగతమైన వినూత్న చర్యలు తీసుకుని, ప్రజలకు భద్రల కల్పించి, భద్రతా భావాన్ని కలిగించేందుకు అలాగే సత్వర స్పందన, వేగవంతమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు గారి ఆధ్వర్యంలో “చేరువ” కార్యక్రమంలో భాగంగా నేర నియంత్రణ అవగాహన రథాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారి చేతుల మీద ది.31.08.2018న లాంచనంగా ప్రారంభించన సంగతి విధితమే.

ఈ చేరువ రథం ముఖ్యంగా ప్రజల కోసం పోలీస్ శాఖ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలు, వాటి ద్వారా అందించే సేవలు, పని తీరు మరియు విధి విధానాల గురించి ఈ వాహనానికి అమర్చిన ఎల్‌సిడి టివి ద్వారా ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు వారిని అప్రమత్తం చేయడం జరుగుతుంది.

ఈ వాహనం ద్వారా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళా సంబంధిత నేరాలు, ఈవ్‌టీజింగ్, పోర్త్ లయన్ మొబైల్ యాప్, మహిళా మిత్ర, బాలమిత్ర, వృద్దమిత్ర, డోర్ లాక్ మానిటరింగ్ సిస్టం మరియు ఈ మధ్య కాలంలో పోలీసు శాఖ వినూత్నంగా ప్రారంభించిన పోలీస్ వాటప్స్ నంబరు, ఇంటర్‌సెప్టర్ వాహనాలు మరియు ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ అమలు చేస్తున్న వివిధ అంశాల గురించి ఈ వాహనం ద్వారా విస్తృతమైన ప్రచారం నిర్వహించి తద్వారా ప్రజలకు అవగాహన కలిగించి, అప్రమత్తం చేయడం జరుగుతుంది. వీటితో పాటుగా విజయవాడ నగర ప్రజలకు అందుబాటులో చేరువ కియోస్క్ మోషీన్స్‌ను మరియు చేరువ క్రైమ్ బుల్లెటిన్‌ను గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఇందిరా గాంధీ మున్సిఫల్ స్టేడియంలో ది.31.12.2018న ఆవిష్కరించడం జరిగింది.

**<u>చేరువ కియోస్క్ మెషీన్స్:</u>**

ఇది వరకు ఎఫ్.ఐ.ఆర్ స్టేటస్ చెక్ చేసుకోవాలి అంటే మొబైల్/కంప్యూటర్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. కానీ ఇప్పుడు విజయవాడ పోలీస్ వారు కయోస్క్ మెషీన్స్‌ని ప్రజలకి అందుబాటులోకి తెచ్చారు. వీటిని బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్, య.పి.ఎస్.సి (యునిఫైడ్ పోలీస్ సర్వీస్ సెంటర్). సిటీ పోలీస్ ఆఫీస్‌లలో పెడతారు. ఈ కియోస్క్ మెషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ స్టేటస్, కంప్లైంట్ స్టేటస్, పాస్పోర్ట్ స్టేటస్, ఇ-చలాన స్టేటస్‌లు ఉచితముగా చెక్ చేసుకునే సదుపాయం ఉంది. ఈ మోషీన్స్‌ని ఆంధ్రరాష్ట్ర గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ది.31.12.2018న ఆవిష్కరించడం జరిగింది. భవిష్యత్తులో ఈ మెషీన్స్‌ను ఇంకా ఎక్కువ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుతారు.

**<u>చేరువ క్రైమ్ బుల్లెటిన్:</u>**

గౌ॥ ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రతి జిల్లా పోలీస్ వారిని క్రైమ్ బుల్లెటిన్ విడుదల చేయ్యమని సూచించారు. ఇందులో భాగంగా విజయవాడ సిటీ పోలీస్ వారు ఒక అడుగు ముందుకు వేసి క్రైమ్ బుల్లెటిన్‌తో పాటుగా ప్రజలకు ఉపయోగపడే సమాచారం, సూచలు కూడా పొందుపరుస్తారు. చేరువ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ది.31.12.2018న మాసపత్రికను గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ క్రైమ్ బుల్లెటిన్ ద్వార విజయవాడ పోలీస్ కమీషనరేట్‌కు సంబందించిన మరియు ప్రజలకు ఉపయోగపడే పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు దీనిలో పొందుపరచడం జరుగుతుంది.

---xx---